
కథ

# ఇందిరత్తయ్య

## దివ్యధామ

చిన్నప్పటినుండీ నేను ముభావిని. ఇతరులు నా నోరు మెదపాలని చూసినా కసురుకునే వాడినే కాని వారితో కలుపుగోలుగా ప్రవర్తించేవాడిని కాను. పై విషయంలో అమ్మ నన్ను నిష్ఠూరంగా మాట్లాడేది. కోరి పెదవులతో పలుకరించి... నాలుగు మాటలు ముచ్చటగా చెప్పుకునే వారికోసం అంతా ఉవ్విళ్ళూరితే నువ్వేమిటింత అంటీ ముట్టని రకం అని వాపోయేది.



వయస్సు ఎదిగినా ఆ స్వభావం మాత్రం నానుండి తొలగ లేదు.

ఆ రోజు సైతం నేను నాగదిలో మంచి ర్యాంకు సాధించా లన్న పట్టుదలతో పుస్తకాలతో కుస్తీ పడుతున్నాను.

"ఒరే! అత్తమ్మొస్తోంది" అంది దగ్గరగా నిల్చుని అమ్మ.

నా మానాన నేనున్నాను.

"అదేరా ఇందిరత్తయ్య..." ఓసారి భుజం కుదిపి చెప్పింది.

"అబ్బ... వస్తే ఏమిటంట?" ఒకటే విసుగు.

"అబ్బ.. నీదెప్పుడు ఒకటే ధోరణి... నిన్ను మార్చటం ఎవరి తరం కాదు" చికాగ్గా వెళ్ళిపోయింది.

మరో పదినిముషాలకి తమ్ముడు విలాస్ వచ్చాడు. వాడూ అదే నసుగుడు.. "ఒరే ఇందిరత్తయ్యని అంటూంటారే అమ్మ వాళ్లూ... రేపు వస్తున్నారంట" అన్నాడు.

"బాబూ నీ గోలేంటి! ముందిక్కడి నుంచి వెళ్ళు..." అనగానే విసురుగా వెళ్ళి పోయాడు విలాస్.

భోజనాల సమయానికి గది తలుపు చేరవేసి వచ్చాను.


ఇందిరత్తయ్య చర్చలో మునిగి తేలుతోంది ఇల్లంతా...

''చాలాకాలం తర్వాత ఇందిర వస్తూందంటే ఎంతో ఆహ్లాదంగా ఉందే!'' అంటున్నారు నాన్న.

''ఔనండీ మీకూ మాతమ్ముడికే భేదాభిప్రాయాలు వచ్చాక... పదేళ్ళ తర్వాత ఇదే రాక...'' అని చెబుతున్నప్పుడు అమ్మ గొంతు వణికింది.

ఇందిరత్తయ్యను నేనసలు చూడలేదు. మామయ్యను చూసి కూడా చాలా యేళ్ళే అయ్యింది. మామయ్యది ఆర్మీలో ఉద్యోగం.. యేడాదికి ఒకట్రెండుసార్లు వచ్చినా సరే. వెంట వెంటనే వెళ్ళి పోతుండేవాడు.

మామయ్య చేసుకున్న సంబంధం నాన్నగారికి ఇష్టంలేనట్లుగా మాట్లాడారన్న అపోహతో మాటామంతి లేకుండా పెళ్ళి అయినాక ఇటువైపు రావటం మానుకున్నాడు. మరి భర్త త్రోవలోనే ఇందిరత్తయ్యానూ. ఆకారణంగానే ఇందిరతయ్యను చూసే అవకాశం కలగలేదు.



మరింత కాలానికి వస్తున్నారని తెలిసినా సరే నా స్వభావ రీత్యా ప్రత్యేక దృష్టి సారించలేదు.

అయితే రేపు రాబోతున్నారనుకున్న వాళ్ళు ఆరాత్రే దిగటంతో మేం ఆశ్చర్యపోయాం.

''ఏరా తమ్ముడూ రేపు వస్తారని టెలిగ్రాం ఇచ్చారే'' అమ్మ వింతగా అంది.

''రామతీర్థం వెళ్ళి వద్దామనుకున్నాం. కానీ రద్దు చేసుకుని వచ్చేసాం'' అని చెప్పాడు.

ధనుంజయ మామయ్య విగ్రహం నౌకరీకి తగ్గట్లే ఉంది. పెద్ద పెద్ద మీసాలు.. ఉబ్బిన కళ్ళతో భయంకరంగా ఉన్నాడు.

వారి వెంట మూడేళ్ళ పిల్లవాడు వున్నాడు.

''వీడు విలాస్...'' తమ్ముడిని పరిచయం చేసింది అమ్మ.

''వీడు అభిలాష్... డిగ్రీ ఫస్టియర్...'' తరువాత నన్ను పరిచయం చేసింది.

''అచ్ఛా'' అని మామయ్య... ''వేరీగుడ్'' అని అత్తయ్య మమ్మల్ని మెచ్చుకోలుగా చూసారు.

వాళ్ళకు భోజనాలు ఏర్పాటు చేసారు.

మామయ్యకు కాశ్మీరు ట్రాన్స్ఫరైందిట. అదీ అక్కడ కల్లోలిత ప్రాంతంలోకి.. తనవెంట భార్యను తీసుకెళ్లే వీలులేదని చెప్పి మా ఊర్లో ఉంచటానికి అమ్మనాన్నల అంగీకారం అడిగాడు. తమ దగ్గర ఉంచటానికి ఒప్పుకున్నారు. అయితే మామయ్యకు ఆ విషయంలో మాత్రం సుతరాము ఇష్టం లేదు.

అదే ఊర్లో ఇందిరత్తయ్యను, బాబును వేరే గది అద్దెకు తీసుకుని ఉంచటానికి ఏర్పాటు చేసాడు.

తెల్లవారాక ఇందిరత్తయ్యను చూసాను. అందమంటే అందం కాదు. పొట్టిపొడుగు కాని విగ్రహం.

మామయ్య సెలవు పరిమితి అయిపోయింది. మరల ఆర్నెల్లకో సంవత్సరానికో కాని రాని పరిస్థితులు.. సర్వబాధ్యతలు అమ్మనాన్నలపై పెట్టి వెళ్ళాడు.

మా ఇంటికి నాలుగు అడుగుల దూరంలో ఉండే కరణంగారింట్లో అద్దెకుండేది ఇంతిరత్తయ్య.

***

పరీక్షలు దగ్గరపడ్డాయి.

రాత్రి బాగా కష్టపడి చదవసాగాను. ఇందిరత్తయ్య గణితంలో మంచి దిట్టని అమ్మ చెప్పింది. అయినా నాకు తీరని మొహమాటం. నేను వెళ్ళటానికి జంకేవాడిని. తమ్ముడు మాత్రం జోరుగా వెళ్ళేవాడు.

అత్తయ్య తానొక్కతే రాత్రిపూట పడుక్కుంటానంటే నాన్న దెబ్బలాడేవారు. ఎవరో ఒకరిని తోడుగా ఉంచుకోమనేవారు. అమ్మకి వెళదామంటే అమ్మమ్మ అనారోగ్యం కదలనిచ్చేది కాదు. ఒకటి రెండుసార్లు తమ్ముడు వెళ్లిసాయమున్నాడు.

అయితే ఒక రోజు – గదిలో సీరియస్‌గా చదువుకుంటున్నాను. నాన్నగారు వచ్చారు.

''ఏరా ఆ చదివేదేదో ఇందిరత్తయ్య గారింట్లో కెళ్ళి చదువుకో రాదూ! నీకురాని ప్రాబ్లెమ్స్ సాల్వ్ చేసుకోవచ్చు కదా!'' బలవంతపెట్టారు.

నేను కాస్త ఎంగిలిపడి పుస్తకాలతో బయలుదేరాను.

ఎప్పుడూ వెళ్ళని నన్ను చూడ్డంతో అత్తయ్య మొహం విశాలం చేసుకుని నవ్వు పొదిగేసుకుని ఆహ్వానిస్తున్నట్లుగా... ''రారా! నీకింత కాలానికి దయ కలిగింది..'' అన్నది.

నేను ముళ్ళమీద కూర్చున్నట్లుగా డబుల్‌కాట్‌పై ఉన్నాను. ''ఒరే నీకు మేథ్స్‌లో ఏవో ప్రాబ్లమ్స్ ఉన్నాయని డాడీ చెప్పారు. నన్నడగటానికి నీకెందుకురా మొహమాటం. నాకంటే నీ కెవరైనా ప్రైవేటు మేస్టారు ఉన్నారా? లేక ఫీజు గుంజుతానని భయపడ్తున్నావా?'' హాస్యమాడింది.

తరువాత నా పుస్తకాలు ఎదుటేస్కున్నాను.

''ఒరే స్నానం చేసి వస్తాను... నీకేమిటర్థం కాలేదో నా ముందు పడెయ్యి. ఒకటొకటే 'విప్పి' చెప్పేస్తా...'' సంభాషణ విచిత్రంగా ఉంది.

పది నిముషాల్లో నైటీలో ప్రత్యక్షమైంది ఇందిరత్తయ్య. లోదుస్తులు పారదర్శకమౌతుంటే నాకు మహా అసహనమనిపించింది.

బాబును నిద్రపుచ్చి వీధి తలుపు వేసేసింది.

''ఒరే నీకేం రాలేదో చెప్పెయ్. విడమరుస్తాను'' అనేసి నా దగ్గరగా కుర్చీలాక్కుని వంగింది.

నేనామెకు పుస్తకాలు అందిస్తుంటే అనుకోకుండా నా దృష్టి ఆమె ఎదభాగంలోకి చొరబడింది.

అత్తయ్య నాకు గురువిణి. చూపుమరల్చి నాక్కావలసిన బోధన కోసం చూసాను.

అత్తయ్య చెప్పినదానికి నా బుర్ర పాదరసంలా పనిచేసింది. పదకొండు దాటినా నేను చదువుతూనే ఉన్నాను. నాతోపాటే మేల్కొని టేప్ ఆన్ చేసి వింటూ, దానికి తగ్గట్టుగా డాన్స్ చేసింది. నాకు ఇబ్బందిగానే తోచింది.

రోజులు దొర్లటానికి కొరతలేదు.

మర్నాటినుంచీ నాకు అత్తయ్య ఇంటికి పోవటానికి మనస్కరించలేదు. తమ్ముడేమో ఆటలు మరిగి అటువైపు వెళ్లటమే మానేసాడు. నేను పోకపోతే నాన్న తిడ్తున్నారు.

''నీకొచ్చిన ఇబ్బంది ఏమిటి?'' అడిగింది అమ్మ.

నేనేం చెప్పను?

మరికొద్ది రోజులు ఉన్నాయి పరీక్షలు...

ఇందిరత్తయ్య పగటి పూట కూడా నైటీతోనే అటుయిటు తిరగటం నాకు నచ్చేది కాదు. మా వీధి కుర్రకారు చూపు ఆమెమీద పడకపోలేదు. ఒకటి, అర మనుషులు నన్ను పల్కరించే మిషతో అత్తయ్య అరుగుమీద చతికిల పడేవారు. కాని అది నాన్న గమనించి పులిలా వచ్చి ఎర్రగా చూసేసరికి వారు నిష్క్రమించేవారు.

అత్తయ్యకు నాన్నగారి అదుపాజ్ఞలు ముళ్ళమీదు

న్నట్లుగా తోచేది. ఒకరోజు నేనింకా వెళ్ళకుండా నను గుతున్నాను.

అమ్మ అత్తయ్యకు టిఫిన్ బాక్స్‌లో ఏవో పెట్టి ఇచ్చి రమ్మంది.

వెళ్ళి తలుపు తట్టాను.

ఇందిరత్తయ్య మెల్లగా తలుపు తెరచి– ''రారా'' అని నేను దూరగానే గభాలున తలుపు బిగించేసింది.

''తలంటుకుంటుంటే వచ్చావు.. ఉండు పది నిముషాల్లో వస్తాను'' అని వెనక్కి తిరిగి వెళ్తున్న అత్తయ్య వంక చూసాను.

ఒంటి కంటిన తడి బట్టల్లోంచి శరీరం అంతా కని పించింది. కళ్ళు మూసుకున్నాను, 'తప్పు' అన్న భావన మెదలగానే.

''ఒరే టవల్ మరిచాను... దండెంమీదుంది కాస్త అందివ్వూ.'' అని కేక.

చెప్పినట్లుగా తీసి అందించాను.

చాపిన నా చేయిని టవల్‌తో పాటుగా లాగింది. ఆ ఊపుకి నేను బాత్రూంలోకి పడ్డాను.

ఇందిరత్తయ్య నగ్నంగా... నేను టవల్ మీద పడేసాను

''ఒరే బడుద్దాయీ.. నువ్వు చూడాలనేరా లోనికి లాగింది. నా అందం చూడ్డానికి ఎంత అదృష్టం ఉండాలిరా...'' అంది మరల టవల్ వక్షస్థలం మీంచి తొలగిస్తూ.

ఆమె భారీ వక్షస్థలంపై నా కళ్ళు దోబూచు లాడాయి. అయినప్పటికే నాలో ఏ చలనం లేదు.

''ఓరి శ్రీరామచంద్రా! నిన్ను కట్టుకున్న ఆడది గోలెత్తిపోవటం ఖాయం'' అనేసింది.

నేను తిరిగి వెళ్ళి పుస్తకాల ముందు కూలబడ్డాను.

ఇందిరత్తయ్య చీర చుట్టుకుని వెనుక నుండి వచ్చి నాకళ్ళు మూసింది. నాకామె అవయవాలు సుతి మెత్తగా తగిలి, గిలిగింతలు పెట్టాయి. చిరాగ్గా కది లాను.

''ఓరి మొద్దూ... నీ చదువు చెడగొట్టాననుకోగ్గాని, ఫలానానాడు ఈ అత్తయ్య అన్నదని నువ్వు విచారి స్తావు చూడు. నీకు ఈ అనుభవం 'గోల్డెన్ ఛాన్స్' లాంటిది. పరీక్ష పోతే మరల పాసవచ్చునేమో కాని... ఈ నా గ్రీన్ సిగ్నల్ క్యాచ్ చెయ్యకపోతే నీ బ్యాడ్‌లక్'' అంది ఉక్కిరిబిక్కిరి చేస్తూ.

''అత్తయ్య ప్లీజ్ నన్ను వదిలెయ్'' భయంకొద్దీ నా వెన్ను జలదరిస్తోంది.

బారెడు మీసాల మామయ్య నా మీద దండయా త్రకు వస్తున్నట్లుగా అనిపించింది.

''పోనీలే! ఈ రోజు బాడ్ మాస్ థియరీ (BAD-MAS) చెబుతాను వింటావా'' తరువాత అంది.

ఇందిరత్తయ్య మరింత ముస్తాబయి వచ్చింది.

''నాకు వచ్చు..'' చెప్పాను.

''కాని నేను సరికొత్తగా చెబుతాను విను..'' అంది.

కనీసం చూడనైనా లేదని గడ్డం ఎత్తింది.

అప్పుడు చూసాను. ఇందిరత్తయ్య పైట నేల పొరాడుతోంది. '''బి' ఫర్ బ్రాకెట్... అంటే నా జాకెట్ లోని 'బ్రా' అన్నమాట. దానికి 'యాడింగ్' అంటే నా చేతులు కలపటం... తరువాత డివైడింగ్... అనగా బ్రా హుక్స్ తప్పించటం.. తర్వాత మల్టిప్లికేషన్... అంటే ఎద ఎత్తులు హెచ్చవేత.. నెక్స్ట్.. మరల యాడింగ్ అనగా నీ చేతులు నా చేతులు కలపటం... ఆ నెక్స్ట్...'' ఇంకా అత్తయ్య పిచ్చిగా చెబుతోంది.

నేనేం స్పందించకపోయినా పట్టువదలని విక్రమా ర్కుడిలా ఆమె నగ్నంగా తయారై నన్ను వాటేసు కుంది. నేనొక్క తోపుతోసాను చిరాగ్గా.

తిన్నగా బెడ్‌మీద పడింది.

''మహా శ్రీరామచంద్రుడు బయలుదేరాడండీ ప్రపంచంలో... బంగారంలాంటి నన్ను కాదన్నావు. ఛీ నువ్వేం మనిషివిరా. నాలాంటి స్త్రీ అవకాశం యిస్తే చాలు మహా అదృష్టంగా భావిస్తారు. ఈ రోజు చేజా రిపోయిందని భవిష్యత్తులో కుళ్ళి కుళ్ళి ఏడవక మానవు..'' అని ఎంతో అసహనంగా బట్టలు తొడిగే సుకుని బెడ్‌మీద వాలిపోయింది.

నేను చేసిన పని తప్పో ఒప్పో తెలియని పరిస్థితి. మర్నాటినుండీ ఇందిరత్తయ్య రాకపోకలు బందయి నాయి. నా వైపు చూడ్డమే మానేసింది. అలిగిందనుకు న్నాను.

ఇది జరిగిన కొద్ది రోజులకి ఇందిరత్తయ్య వాళ్ళ నాన్నగారికి ఆరోగ్యం బాగులేదని కొంతకాలం ఆయన వద్ద వుండక తప్పదని విజయనగరం మకాం మార్చాల్సి వచ్చింది.

వెళ్లేముందు నా గదిలోకి వచ్చి – ''ఏం రా శ్రీరా మచంద్రా వెళ్లొస్తాను. బాడ్మాస్ థియరీ నీకెప్పుడు ఒంటపడితే అప్పుడు నన్ను గుర్తుతెచ్చుకో...'' అని నవ్వుతూ వెళ్లిపోయింది.

అత్తయ్య వెళ్లిపోయాక నాకేదో పెద్ద భారం దిగిన ట్లయింది. నా పరీక్షలు అయినాయి. సెలవుల్లో నా బాల్యమిత్రుడు శేషు దిగాడు. వాడు నేను చేల గట్లంట తిరుగుతూ కబుర్లు చెప్పుకున్నాం.

వాడి ప్రేమ వ్యవహారమేదో చెప్పు కొచ్చాడు. నాకెందుకో అత్తయ్య వ్యవహారం వాడికి చెప్పకోవాల నిపించింది.

''ఛ ఛ ఛ... ఎంత పని చేసావురా... అసలు ఆడది కోరి మనల్ని కోరుకుందంటే పొలంలో బంగారం పండినంత ఆశ్చర్యపోవాలి. వచ్చిన అదృష్టం కాలద న్నుకున్నావు. అనుభవించు...'' అని దులిపేసాడు.

శేషు మాటలు నాలో అపరిమితమైన ప్రభావం చూపాయి. సంవత్సరం ఇట్టే గడిచి పోయింది.

నాలో వినూత్నమైన భావాలు మొదలైనాయి. నా వయసుకు తగ్గ వేడి వేడి ఆలోచనలు మొదలైనాయి.

లోగడ ఇందిరత్తయ్య నాపట్ల కనపరచిన చనువు జ్ఞప్తికొచ్చిన ప్రతిక్షణం నరాలు కమ్మని స్వరాలు ఆల పించేవి.

ప్రస్తుతం ఇందిరత్తయ్యను మామయ్య తనతో తీసుకెళ్ళినట్లు తెలిసింది.

మరి కొంతకాలానికి మామయ్య, అత్తయ్య వచ్చి నట్లు భోగట్టా. వారిని చూడ్డానికి అమ్మతోపాటు నేనూ బయలుదేరాను.

మా ఇరువురి రాక చూసి వాళ్ళు పొంగిపోయారు.

ఆరోజు సాయంత్రం మామయ్య, అమ్మను తనతో బజారుకు తీసుకువెళ్లాడు.

నేను – ఇందిరత్తయ్య మిగిలాం.

''ఏం రా శ్రీరామచంద్రా! ఏమిటి విశేషాలు?'' అని పలుకరించింది. నాకు ఇప్పుడు అత్తయ్యలో క్రొంగొత్త అందాలు సాక్షాత్కరించాయి.

ఏదో వెర్రి వ్యామోహం మొదలైంది.

ఒకప్పటిలా నేను మీనవేషాలు లెఖ్ఖపెడుతూ కూచుంటే దివ్యక్షణాలు చేజారిపోతాయి.

అందుకే తెగించాను. వెనుకనుండి వెళ్ళి అత్త య్యను వాటేసుకున్నాను.

నెమ్మదిగా విడిపించుకుని దూరంగా నెట్టింది.

అప్రతిభుడనైనాను.

''ఔనా! నేనొకప్పుడు ఒంటరితనంలో తుంటరి కోరికల పరుగులో వెర్రి వ్యామోహంతో నిన్ను ఆహ్వా నించాను. నువ్వు నా గ్రీన్ సిగ్నల్‌ను అర్థం చేసుకో లేదు. నా అందాలను నువ్వు అపహాస్యం చేస్తున్నట్లే అనిపించింది. బండి లైన్‌లోకి రావటానికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేది. అప్పుడే నీ బండి రాలేదు. ప్రస్తుతం 'రెడ్ సిగ్నల్' ఇచ్చాను. బండి లైన్‌లోకి రాకూడదనే అర్థం... అయినా బండి వచ్చిందనుకో ఏమౌతుందో నీకు తెలుసు... అదే ఏక్సిడెంట్...''

ఆ రకంగా మాట్లాడుతుందని అణువంతయినా ఊహించలేదు. గ్రీన్ సిగ్నల్ కే కదలని బండి రెడ్ సిగ్న ల్‌కి ఎలా ముందుకి పోతుంది... చెప్పండి!

*



## అంత ఈజీ కాదు...

సినిమాలలో నటించడం అంత ఈజీ కాదు అంటోంది అనుష్క. మొదటి సినిమా 'సూపర్' చేస్తున్నప్పుడే తనకు ఈ విషయం తెలిసి వచ్చిందని చెప్పింది. ఇప్పటి వరకూ ఎన్నో విషయాలు నేర్చుకున్నానని తెలిపింది. నటనంటే ఓ మహా సముద్రం లాంటిది. ఎంత లోతుకి వెళితే, అన్ని విషయాలు తెలుస్తాయన్నది తన అనుభవం ద్వారా గ్రహించానంది. ఉన్న ట్లుండి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అనుష్క మహేష్‌బాబును ఆకాశానికి ఎత్తేసింది. వీరిద్దరి కాంబినేషన్‌లో ఓ చిత్రం రూపొందుతున్న విషయం తెలిసిందే! 'మహేష్ నాకన్నా సీని యర్ అయినా, ఆ భేషజాలు అతనిలో అస్సలు కనపడవు' అంటూ కాంప్లిమెంట్ ఇస్తోంది. సెట్‌లో చాలా కో–ఆపరేటి వ్‌గా ఉంటాడని కూడా చెబుతోంది. అయితే మహేష్ ఎంత రిజర్వ్‌డ్‌గా ఉంటాడో తెలిసిన వాళ్లు, అనుష్కకి ఏ విధమైన కో–ఆపరేట్ చేస్తున్నాడోనని విస్తుపోతున్నారు!